## విడుతల వారీగా నిధుల విడుదల



ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

షాబాద్, మే 28: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంతారం, షాబాద్, సంకెపల్లిగూడ, నాగరకుంట, హైతాబాద్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు తెలిపారు. 66గజాల స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడుతలుగా రూ.5లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు శ్రీరాంరెడ్డి, అక్తర్‌పాషా, నర్సింహులు గౌడ్, సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్, జనార్దన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, నరేందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, నర్సింహులు, జంగయ్య, లింగం, బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, నాయకులు రాహుల్‌గుప్తా, వెంకటయ్య, స్వామి, జంగయ్య, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పక్కాగా చేపట్టాలి**

యాచారం : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పక్కాగా చేపట్టాలని మండల పంచాయతీ అధికారిణి శ్రీలత సూచించారు. మండలంలోని గడ్డం మల్లయ్యగూడా గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## పాడిపోషణకు ప్రోత్సాహకం అందిస్తాం

**పశు గణనాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి అరుణశ్రీ**



భారత్ పశుధన్ యాప్‌పై గోపాలమిత్రకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మొయినాబాద్, మే 28: పాలు ఎక్కువగా ఇచ్చే పాడిగేదెలు, ఆవులను కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి అరుణశ్రీ అన్నారు. బుధవారం మొయినాబాద్‌లోని గోపాల మిత్ర కేంద్రాలను ఆమె సందర్శించి పాడి పశువుల రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజుకు 10 లీటర్ల పైబడి పాలిచ్చే ఆవులు, గేదెలను భారత్ పశుధన్ యాప్‌లో నమోదు చేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజూ పది లీటర్ల కంటే ఎక్కువ పాలు ఇచ్చేవాటిని గుర్తించాలని గోపాల మిత్రకు సూచించారు. వీటి ఆధారంగా పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాడిపోషణకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గోపాల మిత్రలు శ్రీనివాస్, యాదయ్య, బాలకిష్టయ్య, విద్యాసాగర్, రాజేశ్, నరేశ్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## భూసార పరీక్షలు చేయించాలి

**వ్యవసాయ శాస్త్రవేత్తలు మహాదేవప్ప, రమేశ్**

మొయినాబాద్, మే 28: పంటలు సాగు చేసే ముందు రైతులు తమ పొలంలోని మట్టిని భూసార పరీక్షలు చేసుకొని వాటి ఆధారంగా ఎరువులు వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు మహాదేవప్ప, రమేశ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసారాన్ని బట్టి రసాయన ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ, మండల వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు : అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద ఒక్కో రోడ్డు రూ.5 లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు.

**ముదిరాజ్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వలో ఎమ్మెల్యే శంకర్ బుధవారం ముదిరాజ్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, రవికుమార్ గుప్తా, శేఖర్‌గుప్తా, రవినాయక్ పాల్గొన్నారు.

**గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి**

నందిగామ : మండల పరిధిలోని చకలిగుట్ట తండా, రంగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా సహకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, మాజీ ఎంపీటీసీలు కృష్ణ, కుమార స్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజ్‌గోపాల్, మాజీ సర్పంచ్ రాజూనాయక్, రమేశ్‌గౌడ్, నాయకులు రవీందర్‌గౌడ్, చౌహన్, తులసిరామ్, జ్ఞానేశ్వర్, మహేందర్, రూప్‌సింగ్, గోపాల్, లక్ష్మణ్, దేవేందర్, హనునమత్, రవి, రాందాస్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

**మంత్రి దామోదర రాజనర్సింహకు దివ్యాంగుల సంఘం వినతి**



పెద్దఅంబర్‌పేట, మే 28: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్ కోరారు. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఏరియా హాస్పిటల్ కొండాపూర్, వనస్థలిపురం ఏరియా హాస్పిటళ్లలో 15 ఏండ్లుగా సదరం శిబిరాలు జరుగుతుండేవని, యూడీ కార్డు ఇస్తామని ప్రకటించి ఐదు నెలలు గడుస్తున్నా క్యాంపులు జరుగలేదన్నారు. కొండాపూర్ దవాఖానలో తిరిగి సదరం శిబిరాలు ఏర్పాటుచేయాలని, వచ్చే వారం నుంచే క్యాంపులు జరిపించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సమైక్య అధ్యక్షుడు నరసింహచారి, పలు సంఘాల నాయకులు సురేశ్, ప్రణీత్‌సింగ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



మొయినాబాద్, మే28: క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై టీయూడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని బాకారంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చేవెళ్ల నియోజకవర్గం టీయూడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యుడు దేవేందర్, సీనియర్ జర్నలిస్టులు నరసింహారెడ్డి, గణేశ్, సురేశ్, శ్రీనివాస్‌చారి, బుచ్చన్న, సుదర్శన్, నరసింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చేవెళ్ల నియోజకవర్గం కార్యవర్గం**

చేవెళ్ల నియోజకవర్గం టీయూడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు చేగురి రాజు(మొయినాబాద్..సూర్య), ప్రధాన కార్యదర్శి జయచందర్(శంకపల్లి నవ తెలంగాణ), ఉపాధ్యక్షుడు మహేశ్(చేవెళ్ల), మురళి, నరేందర్, కోశాధికారి ఆనంద్ (చేవెళ్ల దిశ), గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి శేఖర్, జిల్లా ప్రాతిపదికులు రఘునందన్ గౌడ్, రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ ప్రాతిపదికులు రమేశ్, సహాయ కార్యదర్శులు శ్రీధర్ (మొయినాబాద్ –వార్త), జగదీష్ (మొయినాబాద్ – ఆదాబ్ హైదరాబాద్)లను ఏకగ్రీవంగా జిల్లా కమిటీ కార్యదర్శి సైదులు సమక్షంలో ఎన్నుకున్నారు.

## 30న ఆలయ భూముల సాగు వేలం

కేశంపేట, మే 28 : మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ భూములను సాగు చేసుకునేందుకు ఈ నెల 30న వేలం వేస్తున్నట్లు ఈవో రామశర్మ బుధవారం తెలిపారు. 8.15ఎకరాల ఆలయ భూములను వేలం వేయడం జరుగుతుందని, వేలంలో దక్కించుకున్న రైతులకు సాగు చేసుకునేందుకు రెండేళ్ల కాల పరిమితి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల రైతులు రూ.3వేలను చెల్లించి ఉదయం 9గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బీసీసేన గ్రామ కమిటీ ఎన్నిక

కొందుర్గు, మే 28 : మండల పరిధిలోని ఫీర్జాపూర్ గ్రామంలో బీసీసేన గ్రామ కమిటీని మండల అధ్యక్షురాలు జయశ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలిగా సుకన్య, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగా మమత, సహాయ కార్యదర్శిగా మంగమ్మ, కోశాధికారిగా బాలమణి, లక్ష్మీతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ బీసీల హక్కులకోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి, బాల్‌రాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేత



మాడ్గుల, మే28: మండల పరిధిలోని అందుగుల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు అనిల్, మల్లేశ్, పర్వతాలు, ఏఎన్‌ఎంలు, సత్యకృప, పార్వతి, ఆశ కార్యకర్తలు బుజ్జి, లక్ష్మి, అనూష పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

కడ్తాల్ : నియోజకవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. బుధవారం కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో, ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గోపాల్, మహేశ్, శ్రీశైలం, కృష్ణయ్య, రాములు, ఏఎన్‌ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, హంసమ్మ, కిష్టమ్మ ఆశవర్కర్లు శ్యామలమ్మ, జ్యోతి, పద్మ మహిళలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఇబ్రహీంపట్నం వ్యవసాయశాఖ ఏడీఏ సుజాత**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ సుజాత

ఇబ్రహీంపట్నం, మే 28 : నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం వ్యవసాయశాఖ ఏడీఏ సుజాత హెచ్చరించారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఏడీఏ కార్యాలయంలోని ఇబ్రహీంపట్నంలోని పలువురు విత్తన, ఎరువుల డీలర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు, కూలీలు

## కూలీలకు పనిదినాలు పెంచాలి

ఇబ్రహీంపట్నం, మే 28 : ఉపాధిహామీ కూలీలకు 200రోజులు పని కల్పించటంతో పాటు రోజువారి కూలి రూ.600లకు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జగన్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి, ముకునూరు, రాయపోల్ గ్రామాల్లో కలెక్టరేట్ ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న తలపెట్టిన చలో కలెక్టరేట్ ధర్నాకు కూలీలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘంనాయకులు రమేష్, రవి, నర్సింహ తదితరులున్నారు.

## ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

మొయినాబాద్, మే 28: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2 వరకు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని పొందుపరిచిందని గుర్తు చేశారు. 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ గృహాల్లో, రాజీవ్ యువ వికాస్ పథకంలో 20% తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి రూ.పదివేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని చెప్పారు.

## సబ్సిడీలను వినియోగించుకోవాలి

షాబాద్, మే 28: ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులకు 50శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మంచాల, మే 28 : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని యోగా గురువు సింగారం భాస్కర్ అన్నారు. బుధవారం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో జూన్ 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ రోజూ ఉదయాన్నే యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

అబ్దుల్లాపూర్‌మెట్, మే 28 : జాతీయ ఉపాధి హామి పథకం కూలీల సమస్యలపై ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు నర్సింహ పిలుపునిచ్చారు. మండలంలోని సుర్మయిగూడ, గండిచెరువు గ్రామాల్లో బుధవారం ఉపాధి పనులను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్నా కరపత్రాలను కూలీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కూలీలు, ఫీల్డ్‌అసిస్టెంట్లకు బిల్లులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ముత్యాలు, కూలీలు అనుష, సుజాత, ఇందిరా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొందుర్గు, మే 28 : అనారోగ్యంతో మృతి చెందిన మహిళా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య భార్య పద్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ కార్యకర్త నర్సింహులు ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. పద్మమ్మ భౌతికకాయానికి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్‌ఎస్ నాయకులు రామకృష్ణ నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, రమేశ్, సందీప్, కుమార్, నర్సింహులు, జె.నర్సింహులు, చెన్నయ్య, శ్రీను, వెంకటేశ్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



సత్యనారాయణ (ఫైల్)

మొయినాబాద్, మే28: ఇంటి నుంచి బయలుదేరిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ గ్రామానికి చెందిన సిద్ద సత్యనారాయణ(52) గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో హోం గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 26వ తేదీన మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అతడి ఎత్తు 5.8 ఫీట్లు ఉంటుందని, ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు ఒంటిపై నీలం రంగు చొక్కా, నీలం రంగు ప్యాంట్ ధరించాడని తెలిపారు. ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆయన ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం అతడి భార్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



కాజ్వే నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి

ఆమనగల్లు, మే 28: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంగళపల్లిలోని కాల్వలో కాజ్వే నిర్మాణ పనులకు ఎఫ్‌డీఆర్ నిధులు రూ. 50 లక్షలు మంజూరు కాగా, బుధవారం ఆ పనులను స్థానిక నాయకులతో కలిసి అనంతరెడ్డి భూమి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు రాఘవేందర్, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్, హర్షవర్ధన్‌రెడ్డి, తానయ్య, ఏఈ అభిషేక్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి రోడ్డు ఆక్రమణలు తొలగింపు



తుర్కయాంజాల్, మే 28: మున్సిపాలిటీ పరిధిలో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లి రోడ్డులో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన డబ్బాలు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ కమీషనర్ అమరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు, డబ్బాలను ఏర్పాటే చేస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినయ్, ఆర్ఐ బాలరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో శాంతిని నెలకొల్పాలి

చేవెళ్ల టౌన్, మే 28: గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేక కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని సీపీఐ రాష్ట్ర సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జనసేవ దళ్ శిక్షణ శిబిరం ఈనెల 26 నుంచి 31 వరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో కొనసాగుతున్నది. ఇందులో భాగంగా మూడవరోజు భారత ఆర్థిక వ్యవస్థ– పరిణామాలు అనే అంశంపైన జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల, రమేశ్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం, గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను కల్పించే సూక్ష్మ చిన్న పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకూ మతోన్మాద శక్తులు పెరిగిపోతున్నదన్నారు. మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతిని స్థాపించాలి అనే ఉద్దేశం లేకుండా విచక్షణ రహితంగా ఆదివాసులను మావోయిస్టుల పేరుతో కాల్చి చంపుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాతీయ జనసేవ ఇన్‌స్పెక్టర్ మురళి, కేరళ ఇన్‌స్పెక్టర్ విష్ణు, తెలంగాణ స్టేట్ ఇన్‌స్పెక్టర్లు మోహన్, అనిల్‌కుమార్, కర్ణ కుమార్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, పార్టీ షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, మీనాక్షి, బాబురావు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి నిత్యావసరాలు అందజేత



కేశంపేట, మే 28 : మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన బుచ్చయ్య శంకరమ్మ దంపతుల కుమార్తె అశ్విని వివాహం సందర్భంగా గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి రూ.9వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, చంద్రయ్య, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, మురళీగౌడ్, శివయ్య, రాములు, శివలింగం, చంద్రు పాల్గొన్నారు.



## విన్నవించినా.. వినిపించుకోరే!

మున్సిపాలిటీ పరిధి పసుమాములలోని రాములవారి ఆలయం వెనుక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోయింది. ఇరవై రోజులు గడుస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు. పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పెద్దఅంబర్‌పేట, మే 28



## ఒరిగిన స్తంభం.. పొంచిఉన్న ప్రమాదం

కొత్తూరు, మే 28: అసలే వానకాలం.. వర్షాలు పడుతున్న వేళ విద్యుత్ ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కొత్తూరు మున్సిపాలిటీలోని కుమ్మరిగూడకు వెళ్లే నిర్మిస్తున్న రహదారి పక్కనుంచి 33 కేవీ హైటెన్షన్ విద్యుత్‌లైన్ వెళ్తున్నది. ఈ దారిలో ఓ స్తంభం పక్కకు ఒరిగి పడటానికి సిద్ధంగా ఉంది. దీంతో వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొత్తూర మండల విద్యుత్ అధికారులు స్పందించి ఒరిగిన స్తంభాన్ని సరిచేయాలని వాహదారులు కోరుతున్నారు.